## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

● జోగుళాంబ గద్వాలకలెక్టర్ సంతోష్

ధాన్యం కొనుగోలుపై వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, మే 17 : జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. గద్వాల మండలంలోని బీరెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో పాటు కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో నిబంధనల ప్రకారం సేకరించాలన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో నర్సింగరావు, డీఎం విమల, ఎంపీడీవో ఉమాదేవి తదితరులు ఉన్నారు.

**పనులు సకాలంలో పూర్తి చేయాలి**
**-సీఎస్ శాంతికుమారి**

ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌలిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని సీఎస్ శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి సీఎస్ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలతో అభివృద్ధిపనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జోగుళాంబ గద్వాల కలెక్టరేట్ నుంచి కలెక్టర్ సంతోష్ అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, వెంకటేశ్వర్లుతో కలిసి వీసీలో పాల్గొన్నారు. పాఠశాలలు ప్రారంభించేందుకు 20రోజుల గడువు ఉందని ఆలోగా అభివృద్ధి పనులు తప్పనిసరిగా పూర్తిచేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సీఎస్ కలెక్టర్లకు ఆదేశించారు. ఇప్పటి వరకు 17జిల్లాలకు బట్టలు చేరాయని మరో మూడు రోజుల్లో మిగిలిన జిల్లాలకు యూనిఫాం బట్టలు చేరతాయన్నారు. వీసీలో ఆర్డీవో రాంచందర్, డీఆర్‌డీవో నర్సింగరావు, విద్యాధికారి ఇందిర, ఇతర శాఖల అధికారులు విమల, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరాధనోత్సవాలు

వనపర్తి టౌన్, మే 17 : పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో టీజేఏసీ ఆధ్వర్యంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్ మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి సకలజాతులకు వేదనీతిని ఉపదేశించారని, ఆత్మతత్వాన్ని, యోగా మార్గాన్ని, దైవత్వాన్ని శిష్యులకు ఉపదేశించారన్నారు. కార్యక్రమంలో కవి గిరిరాచా జారి, నర్సింహాశర్మ, నాగరాజు ఉన్నారు.

**కొత్తకోట పట్టణంలో..**

కొత్తకోట, మే17 : పట్టణంలోని బ్రహ్మాంగారి ఆలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు విశ్వమోహన్ మాట్లాడుతూ బ్రహ్మాంగారు ఆత్మత్వాన్ని యోగామార్గాన్ని దైవత్వాన్ని శిష్యులకు ఉపదేశించారన్నారు. కార్యక్రమంలో వెంకటాచారి, కృష్ణయ్యచారి, సురేంద్రాచారి, వెంకటేశ్, పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, మే 17 : 2024-25 విద్యా సంవత్సరానికి గానూ జిల్లాలో అర్హులైన ఎస్సీ కులాలకు చెందిన విద్యార్థులకు బెస్ట్ అవైలెబుల్ స్కూల్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి నుషిత వెల్లడించారు. 1వ తరగతి , 5వ తరగతి డే స్కాలర్స్ రెసిడెన్షియల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జూన్ 7లోగా దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు వనపర్తి జిల్లా వాసులై ఉండాలని, మీ సేవ కేంద్రం ద్వారా పొందిన కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు, స్థానిక ధ్రువీకరణ పత్రం, జనన ధ్రువీకరణ పత్రం ఉండాలన్నారు. 1వ తరగతి ప్రవేశం కోసం జనవరి 6, 2018 నుంచి మే 14, 2019 మధ్య జన్మించి ఉండాలని, ఆధార్, రేషన్‌కార్డు జతచేయాలని సూచించారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో రూ.లక్షా50వేలు, పట్టణ ప్రాంతంలో రూ.2లక్షల ఆదాయం మించరాదన్నారు. 5వ తరగతి ప్రవేశాల కోసం 4వ తరగతి బోనఫైడ్, కులం, ఆదాయం, స్థానిక ధ్రువీకరణ పత్రాలు జతచేస్తు దరఖాస్తుల ఫారమ్‌లను జిల్లా సాంఘిక సంక్షేమ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. జిల్లాలోని ఎస్సీ కులాలకు చెందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## కౌన్సిలర్ మృతికి సంతాపం

వనపర్తి, మే 17 : పట్టణంలోని 32వ వార్డు కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ ఇటీవల మృతిచెందడంపై శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేశ్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సభ్యులు, అధికారులు, సిబ్బంది సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడు తూ కాంగ్రెస్ పోర్ల లీడర్‌గా రాధాకృష్ణ వార్డు సమస్యలపై తీవ్ర కృషి చేశాడన్నారు. నిరంత రం వార్డు అభివృద్ధికోసం పాటుపడే ఓ కౌన్సిలర్‌ను కోల్పోవడం చాలా బాధకరమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, వైస్‌చైర్మన్ కృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి నెలా పరీక్షలు చేయించుకోవాలి




అవగాహనరా ర్యలీని ప్రారంభిస్తున్న వైద్యాధికారులు

గద్వాలటౌన్, మే 17 : బీ పీ మందులు వాడుతున్న ప్ర తిఒక్కరూ ప్రతి నెలా పరీక్షలు చేయించుకోవాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ సూచించారు. ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ మె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తీద వాఖానలో రోగులకు అవగాహన కల్పించారు. ప్రతి రోజు వ్యా యామం చేయాలని, ముప్పై ఏండ్లు నిండిన వారందరికీ పరీక్షలు నిర్వహించాలని పరీక్ష ల్లో బీపీ ఉన్నట్లు తేలితే వారికి అవగాహన కల్పిస్తూ మందులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సిద్ధప్ప, వైద్యాధికారులు స్రవంతి, రాజు, శ్యామ్‌సుందర్, హనుమంతు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ Veritas Sainik School, Shamirpet, Hyderabad - 502279, we are hiring Teachers, Vice Principal (PGT with VP Experience) Pre Primary (Mother Teacher) PRT : Telugu, Hindi, English, Science, Social, Computers, Dance, Music, Art & Craft Eligibility. NTT / Montessori / D.Ed / B.Ed / HPT / TPT; TET/CTET Qualified with CBSE Experience (Sainik School Experience salary at Industry best for appropriate candidate submit your CV: hrvsshyd@gmail.com, visit our website: www.veritassainikschool.com, Cell: 9281451379.

NT-MBNR

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# గొప్పకాలజ్ఞాని వీరబ్రహ్మేంద్రస్వామి

● మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వీరబ్రహ్మేంద్రస్వామికి పూజలు చేస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, మే 17 : గొప్ప కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్రస్వామి అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బ్రహ్మాంగారి ఆలయంలో నిర్వహించిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన వేడుకల్లో ఆయన పాల్గొని స్వామి వారికి పూలమాలలు సమర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి గొప్ప కాలజ్ఞాని అని, భవిష్యత్‌ను వివరించి లోకకల్యాణం కోసం కృషి చేశారని అన్నారు. జాతి, కులం, మతం, ప్రాంతం వంటివి లేవని అందరూ సమానమని అని చాటిచెప్పారన్నారు. గురిమిరెడ్డి, లక్ష్మమ్మ, సిద్ధప్ప, హరిజన కుక్కన్న, బ్రాహ్మణ జయన్న వంటి అన్ని కులాల వారిని శిష్యులుగా చేర్చుకొని అందరూ సమానమని నిరూపించారన్నారు. వారు బోధించినట్లే కలియుగంలో జరిగిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, నరేష్, సయ్యద్, జమిల్, మోహన్, ప్రేమ్‌కుమార్, కృష్ణయ్య, ఆంజనేయులు, రమేశ్ ఉన్నారు.

**కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్**

వనపర్తి, మే 17 : రాష్ట్రంలోని ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని, ఎవరూ అధైర్యపడొద్దని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. నాగవరంలోని నాయీబ్రాహ్మణ కాలనీలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఆశపాల కృష్ణయ్య కుటుంబానికి నిరంజన్‌రెడ్డి పార్టీ ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ.2 లక్ష చెక్కును భార్య నాగమ్మకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుందని, అలాగే నియోజకవర్గంలోని కార్యకర్తలకు ఏ ఆపదవచ్చినా తాను అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, బీఆర్ఎస్ నాయకులు నరేశ్, సయ్యద్, జమీల్, మోహన్, ప్రేమ్‌కుమార్, కృష్ణయ్య, ఆంజనేయులు, రమేశ్, జోహెబ్ పాల్గొన్నారు.

# మౌలికవసతులు కల్పించాలి

● రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి
● వీసీ ద్వారా పలు అంశాలపై సమీక్ష

వీసీలో పాల్గొన్నకలె క్టర్,అద నపుకలె క్టర్లు

వనపర్తి, మే 17 : ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఆమె హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో అమ్మ ఆదర్శ పాఠశాల, ఏకరూపదుస్తులు , పాఠ్యపుస్తకాల పంపిణీ, ధరణి, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, ధాన్యం సీఎంఆర్ ధాన్యం అప్పగింతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ వివరిస్తూ జిల్లాలో 537 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 183పాఠశాలలు మన ఊరు-మన బడి కార్యక్రమం కింద మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపా రు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా 317పాఠశాలలో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మరమ్మతు పనులు గుర్తించి పాఠశాలలు పునఃప్రారంభమయ్యేలోగా పనులు పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఇచ్చేందుకు గానూ ఇప్పటికే అవసరమైన సామగ్రి తెప్పించి మహిళా సంఘాల ద్వారా కుట్టించే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జిల్లాలోని 42,681 విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 22,393 అమ్మాయిలు కాగా, 20, 288మంది అబ్బాయిలు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలపై దృష్టిపెట్టామని, రైతులు పండించిన ధాన్యం వర్షాలకు తడిచిపోకుండా ఎప్పటికప్పుడు సేకరించిన ధాన్యాన్ని తరలిం చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపుకలెక్టరు సంచిత్ గంగ్వార్, ఎం.నగేశ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్నఅద నపుకలె క్టర్

● అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్..

గద్వాల, మే 17 : ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఏర్పాట్లపై సంబంధిత శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపుకలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 24నుంచి జూన్ 3వ తేదీ వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయన్నా రు. ఫస్టియర్ పరీక్షలు ఉదయం 9నుంచి మ ధ్యాహ్నం 12గంటల వరకు సెకండియర్ పరీక్షలు మధ్యాహ్నం 2:30నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగుతున్నట్లు చెప్పా రు. ఎటువంటి మాస్ కాపింగ్ జరగకుండా ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పోలీస్‌లు పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష సమయాల్లో అన్ని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయంలేకుండా చూడాలన్నా రు. కేంద్రాల్లో అన్నివసతులు కల్పించాలని సంబంధితశాఖ అధికారులకు ఆదేశించారు. జిల్లాలో 3,664మంది విద్యార్థులు తొమ్మిది కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. వీరి తోపాటు సిబ్బంది పరీక్ష హాల్‌లోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకరావద్దని సూచించారు. సమీక్షా సమావేశంలో ఆర్డీవో రాంచందర్, డీఎస్పీ సత్యనారాయణ, ఇంటర్‌నోడ ల్‌అధికారి హృదయరాజు, వైద్యాధికారి సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

### 17నుంచి యోగా శిక్షణ

పెబ్బేరు, మే 17 : పెబ్బేరులో ఆదివారం నుంచి ధ్యాన, విజ్ఞాన, యోగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం తరగతులు నిర్వహించనున్నట్లు వారు చెప్పారు. ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో అవసర మని శివానంద ఆచార్య తెలిపారు.

### నాణ్యమైన పురుగుల మందులతో అధికదిగుబడి

అయిజ, మే 17 : నకిలీపురుగుల మందులు మార్కెట్‌లో ఉండడం వల్ల రైతాంగం నష్టపోతున్నారని రైతులు నాణ్యమైన పురుగుల మందులను వినియోగించి పంటలు మంచి దిగుబడి పెంచుకోవాలని జయలక్ష్మి ఫర్టిలైజర్ రీజినల్ మేనేజర్ సాయిప్రేమ్‌కుమార్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ షాప్‌ను ఆయన పరిశీలించారు. లాభాలు ఆర్జించకుండా అతితక్కువ ధరలకు సింగిల్ విండో పురుగుల మందులను రైతులకు విక్రయించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సేల్స్ ఆఫీసర్ అజయ్ పాల్గొన్నారు.

### 19న అఖిలపక్ష సమావేశం

అయిజ, మే 17 : పట్టణంలోని పెద్ద వాగుపై నిర్మిస్తున్న హైలెవల్ వంతెన నిర్మాణ పనులు నత్తనడక సాగుతున్న దృష్ట్యా ప్రభుత్వం, అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు తీసుకోవాల్సిన కార్యాచరణ ప్రణాళికపై చర్చించేందుకు ఈ నెల 19న ఆదివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు అఖిలపక్ష కమిటీ శుక్రవారం పేర్కొంది. సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, వ్యాపారులు, ప్రజలు తరలిరావాలని వారు కోరారు.

### నేడు నీటి సరఫరాలో అంతరాయం

గద్వాల అర్బన్, మే 17 : ధరూర్ మండలంలోని రేవులపల్లిలోని నీటి శుద్ధి కర్మాగారాన్ని ఈనెల 18వ తేది శనివారం శుభ్రపరుస్తున్నట్లు డీఈఈ రవిచంద్ర కుమార్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్రమంలో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ప్రజలు గమనించి అధికారులకు సహకరించాలని సూచించారు.

## జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత

మాట్లాడుతున్నజి ల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత

వనపర్తి టౌన్, మే 17 : జూన్ 8న జరిగే జాతీ యలోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత న్యాయవాదులు, పోలీస్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీస్ అధికారులతో ఆమె సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సివిల్, క్రిమినల్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కారం చేయాలని సూచించారు. సివిల్, ప్రిలిటిగేషన్, చెక్‌బౌన్స్ కేసులు, బ్యాంక్‌కు సంబంధించిన కేసులు, ప్రమాద మోటర్ యాక్సిడెంట్ కేసు లు, ఇన్సూరెన్స్ కంపెనీలకు సంబంధించిన కేసులు, చిన్నచిన్న తగాదా కేసులు పరిష్కారమయ్యేలా పోలీస్ అధికారులు చూడాలన్నారు.

**ఈ-శ్రామ్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

అసంఘటిత కార్మికులు ఈ-శ్రామ్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో అసంఘటిత కార్మికులకు ఈ-శ్రామ్ పోర్టల్‌పై ఉచిత న్యాయ సదస్సును నిర్వహించారు. 16 నుంచి 59ఏండ్ల లోపు ఉన్న వారు ఆదాయపు పన్ను పరిధిలోని రానివారు ఈ పథకం వర్తిస్తుందన్నారు. మత్స్యకారులు, భవన నిర్మాణ , తాపీ, శానిటైజర్, ప్లంబింగ్, పెయింటర్, టైల్స్, ఎలక్ట్రికల్, వెల్డింగ్, ఇటుక, చేనేత, కుమ్మరి, కమ్మరి, క్షరవృత్తులు పనిచేసే వారికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. అనంతరం పోర్టల్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రధాన సివిల్ కోర్టు న్యాయమూర్తి, కార్యదర్శి వి.రజిని, మొదటి అదనపు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి బి.శ్రీలత, అసిస్టెంట్ లేబర్ అధికారి వేణుగోపాల్, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌కుమార్‌యాదవ్, న్యాయవాదులు బాలనాగయ్య, ఉత్తరయ్య, అసంఘిత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

అలంపూర్, మే 17 : ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉంటే రోగాలు దరి చేరవని మండల ఆరోగ్య వైద్యాధికారిణి ప్రసూనారాణి పేర్కొన్నారు. ప్రపంచ రక్త పోటు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని క్యాతూరు పీహెచ్‌సీలో బీపీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. బీపీ సైలెంట్ కిల్లర్ అని, రక్తపోటును సరైన సమయంలో గుర్తించుకులేక చిన్నవయసులో చాలామంది మృత్యువాత పడుతున్నారన్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ మానసిక ఒత్తిడి తగ్గించేందుకు నడక, వ్యాయామం క్రమం తప్పకుండా చేస్తుంటే రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రామస్వామి, మండల ఆరోగ్య విస్తరణ అధికారి లక్ష్మీకాంత్, బాలీశ్వరయ్యశెట్టి, హరిప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్నడా క్టర్ ప్రసూణారాణి

## లూజ్ విత్తనాలను కొనవద్దు

వడ్డేపల్లి, మే 17 : రైతులు విత్తనాలను లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని, బయటఅమ్మే లూజ్ విత్తనాలను కొనవద్దని వ్యవసాయ సంచాలకులు సక్రియానాయక్ అన్నారు. మండలంలోని విత్తనదుకాణాలు, రసాయనిక ఎరువుల దుకాణాల ను శుక్రవారం తనిఖీలు నిర్వహించి పలు సూచనలు చేశారు. శాంతినగర్‌లోని రామ బ్రీడర్స్, కోరమండల్ రిటైల్ కౌంటర్, ప్రాథమిక సహకార సంఘం, శ్రీనిధి ఎరువుల దుకాణం, కొంకలలోని మాధురి ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## రైతుబీమాను సద్వినియోగం చేసుకోవాలి

గట్టు, మే 17 :రైతుబీమాను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ రూపవతి, మాజీ సర్పంచ్ బాసు హనుమంతు కోరారు. మల్లంపల్లిలో రైతు నల్లారెడ్డి ఇటీవల మృతిచెందాడు. కాగా బలిగేరలోని హనుమంతు స్వగృహం ఆవరణలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నల్లారెడ్డి భార్య జయమ్మకు రూ.5లక్షల బీమా నగదు జమ అయిన బ్యాంక్ పాసుపుస్తకాన్ని రూపవతి, హనుమంతు అందచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామేల్, మాజీ ఉప సర్పంచ్ మొగిలి తిమ్మప్ప, లక్ష్మన్న, బాసునాయుడు, బాసు గోపాల్, ముతాల్‌రెడ్డి, చిన్న తాయప్ప, పొగాకు ఈరన్న పాల్గొన్నారు.

## యువతను ప్రోత్సహించాలి

కొత్తకోట,మే17: యువతను క్రీడల్లో ప్రోత్సహించాలని యువజన నాయకుడు రాజ మౌళి ముదిరాజ్ అన్నారు. మండలవంలోని వడ్డెవాటలో క్రికెట్‌కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడలపై ఆసక్తి పెంపొందించాలన్నారు. క్రీడలు సమాజ శ్రేయస్సుకు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో శంకర్‌బాబు, వెంకటేశ్, మహేశ్,శేఖర్ పాల్గొన్నారు.

## అప్లికేషన్ పూర్తిచేయకుండానే అడ్మిషన్లు తగవు

వనపర్తి టౌన్, మే 17 : రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరంలో అప్లికేషన్ పూర్తిచేయకుండా కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చేపడుతున్న అడ్మిషన్లను వెంటనే నిలిపివేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేశ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ కుతుబ్ అన్నారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలలు అప్లికేషన్ పూర్తిచేయకుండానే అడ్మిషన్లు తీసుకుంటున్నా య ని, వెంటనే అడ్మిషన్లను ఆపాలని డిమాండ్ చేశారు. ప్రతి కళాశాలలో మానసిక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని, వేసవిలో తరగతులు నిర్వహించరాదని ఆదేశాలు ఉన్నప్పటికీ యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. చర్యలు తీసుకోకపోతే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళనలు చేపడతామన్నారు.

## ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలి

పాన్‌గల్, మే 17: రైతులు పండించిన సన్నరకం వడ్లతోపాటు దొడ్డురకం వడ్లకు కూడా రూ.500 బోనస్ ఇవ్వాలని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ వెంకటయ్య నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.500 బోనస్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఆరుగ్యారెంటీల అమలు చేయాలని, ఆగస్టులోగా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## వర్షం.. హర్షం

మదనాపురం, మే 17 : ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో ఎండవేడిమి, ఉక్కపోతను తట్టుకోలేక ప్రజలు తల్లడిల్లిపోయారు. గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం ఉదయం వరకు కురిసిన వర్షానికి వాతావరణం చల్లబడింది. దీంతో ప్రజలు ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందారు. వర్షాలు లేక భూ గర్భజలాలు అ డుగంటి పో వడంతో రోజువారీ అవసరాలకు నీళ్లుదొరకక తీవ్రఇబ్బందులు పడ్డారు. మరో రెండు, మూడు రోజులు వర్షాలు పడితే బాగుంటుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

## ఉరేసుకొని యువతి ఆత్మహత్య

అమరచింత, మే 17 : వారం రోజుల్లో పెండ్లి పీటలు ఎక్కనున్న యువతి చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం రాత్రి పట్ట